A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


సంచిక :01 సంపుటి : 120 శుక్రవారం నవంబర్ 17- 2023 పేజీలు 4. వేల :4 /

# టీడీపీ-జనసేన కలయికతో రాష్ట్రంలో కొత్త శకానికి నాంది



**- పవన్ కల్యాణ్ గురించి బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు -జనసేనానితో తనకు భావసారూప్యత ఉందన్న ఎమ్మెల్యే**

**- ఇద్దరమూ ముక్కుసూటిగా మాట్లాడతామని వెల్లడి - హిందూపురంలో జరిగిన సమావేశంలో బాలయ్య కామెంట్స్**



జనసేనాని పవన్ కల్యాణ్ తో తనకు భావసారూప్యత ఉందంటూ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇద్దరమూ ముక్కుసూటిగా మాట్లాడే వాళ్లమేనని చెప్పుకొచ్చారు. గురువారం హిందూపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో బాలయ్య ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజా ఉద్యమంలో పాల్గొనాలని ఇద్దరమూ రాజకీయాల్లోకి వచ్చామన్నారు. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా హిందూపురంలో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొన్నారు. అనంతరం బాలయ్య మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన కలయిక రాష్ట్రంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇన్నీ అన్నీ అని కాకుండా మొత్తం అన్ని స్థానాలను గెలుచుకోవాలని కోరకుంటున్నట్లు తెలిపారు. నేరస్తులు, హంతకుల పాలనతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.ప్రతిపక్షంలో ఉన్నా కూడా హిందూపురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నామని బాలకృష్ణ చెప్పారు. పరిపాలన చేతకాక, మూడు రాజధానులంటూ జగన్ కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. పారిశ్రామిక సదస్సులంటూ పెయిడ్ ఆర్టిస్టులతో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారని, ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఏపీ పదేళ్లు వెనకబడిపోయిందని విమర్శించారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రతీ ఒక్కరూ బయటకొచ్చి ఆందోళన చేయాలని బాలకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు

## రజాకార్ల పాలనను భూస్థాపితం చేస్తేనే..


# రామరాజ్యం వస్తుంది

– బండి సంజయ్



రంగురంగుల జెండాలను పక్కన పెట్టి, చేతిలో కాషాయజెండా పట్టుకొని, తెలంగాణలో ఈ రజాకార్ల పాలనను, పచ్చజెండా రాజ్యాన్ని భూస్థాపితం చేద్దామని, అప్పుడే రామరాజ్యం వస్తుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుందలో విజయ శంఖారావం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీగా పత్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బిచ్కుంద బస్‌స్టాండ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు ఖాయమన్నారు. గెలిచిన తర్వాత తాము అమ్ముడుపోమని కాంగ్రెస్ నేతలు గ్యారంటీ ఇస్తారా? అని ప్రశ్నించారు. సుస్థిర ప్రభుత్వం కావాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలని పిలుపునిచ్చారు. అందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. తాను ఆవేశంతో మాట్లాడటం లేదని, ఈ రాజకీయ పార్టీల తీరు చూసి తనకు బాధ వేస్తోందని, ఆవేదనతో మాట్లాడుతున్నానన్నారు

# కేంద్రం నిధులు ఇస్తున్నా ఏపీలో అభివృద్ధి జరగడం లేదు: పురందేశ్వరి



ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో సాయం చేస్తోందని... అయినప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగడం లేదని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శించారు. ఆచార్య ఎన్జీ రంగా యూనివర్శిటీ భవనాలకు, పరిశోధనలకు కేంద్రం నిధులను ఇచ్చిందని... అయినా ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదని దుయ్యబట్టారు. యడ్లపాడు పార్కు అభివృద్ధి ఆగిపోయిందని, ఎయిమ్స్ కు కనీసం నీటి వసతి కూడా కల్పించలేదని అన్నారు. గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు.

# పిల్లలతో కలిసి మోదీ అల్లరి..



అధికారిక కార్యక్రమాలు, రాజకీయలతో అనునిత్యం ఎంతో బిజీగా ఉండే ప్రధాని మోదీ కాసేపు చిన్నారులతో కలిసిపోయి ఆడుతూ కనిపించారు. వారితో కలిసి ఆయన కూడా పిల్లాడిలా మారిపోయారు. ఈ వీడియోను బీజేపీ తమ ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసింది. మోదీ కూడా ఈ వీడియోను తన వాట్సాప్ ఛానల్లో షేర్ చేశారు. తన చిన్నారి మిత్రులతో కొన్ని గుర్తిండిపోయే క్షణాలు అని క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోను ఎప్పుడు తీశారనేది మాత్రం పేర్కొనలేదు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది



## ఈ ధరలు, ఈ పాలనతో బతికే పరిస్థితి లేదు: రేవంత్ రెడ్డి

తెలంగాణలో పేదల పరిస్థితి దారుణంగా ఉందని, ఈ ధరలు, ఈ పాలనతో బతికే పరిస్థితి లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని జవహర్ నగర్‌లో ఆయన రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరినీ ఆదుకుంటామన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడ్చల్‌కు ఐటీ పార్క్ తీసుకువస్తామని చెప్పారని, కానీ ఏమయిందో చెప్పాలన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు అంశంపై కోర్టుకు వెళ్లి ఆదేశాలు తీసుకువచ్చినా తరలించలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలను ఆదుకుంటామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ.2500 అందిస్తామన్నారు. రైతులకు ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రూ.400గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ.1200కు చేరుకుందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరికి రూ.12వేలు అందిస్తామన్నారు.

# చంద్రబాబు హెల్త్ రిపోర్ట్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు: సజ్జల

**- చర్మవ్యాధులను కూడా ప్రాణాంతక వ్యాధులుగా చెప్పుకుంటున్నారన్న సజ్జల**

**- చికిత్స చేయకపోతే గుండె ఆగిపోతుందన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని విమర్శలు**

**- చంద్రబాబు జైలు నుంచి విడుదలై 14 గంటలు ప్రయాణం చేశారని వెల్లడి**

ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తాడేపల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. చంద్రబాబుకు గుండె జబ్బు అని తాజా హెల్త్ రిపోర్టులో పేర్కొనడం, ఆ రిపోర్టును చంద్రబాబు న్యాయవాదులు ఏపీ హైకోర్టుకు సమర్పించడం తెలిసిందే. దీనిపై సజ్జల ఘాటుగా స్పందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్య నివేదికపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు చర్మవ్యాధులను కూడా ప్రాణాంతక వ్యాధులుగా చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు.బయటికి వచ్చి చికిత్స చేయించుకోండి అని కోర్టు మానవతా దృక్పథంతో ఆదేశాలు ఇస్తే... బయటికి రాగానే 14 గంటలకు పైగా ప్రయాణం చేశారని వెల్లడించారు. అడుగడుగునా కార్యకర్తలు వచ్చే వరకు వేచి ఉంటూ, లేకపోతే కార్యకర్తలు ముందే వచ్చేలా ఏర్పాటు చేసుకుని... సాయంత్రం బయల్దేరితే మరునాటి ఉదయం ఇంటికి చేరుకున్నారని విమర్శించారు. రాజమండ్రి నుంచి నేరుగా హైదరాబాద్ వెళ్లాల్సి ఉన్నా, వారి డాక్టర్లు హైదరాబాదులోనే ఉన్నా... చంద్రబాబు ఇక్కడికి వచ్చి, ఇట్నుంచి హైదరాబాద్ వెళ్లారని సజ్జల వివరించారు.

"ఇలాంటివి చూసినప్పుడు సహజంగానే ఏదో ఒకటి అంటారు. ఏదైనా అంటే మాత్రం బుద్ధుడు అంతటివాడ్ని పట్టుకుని మాటలు అంటారా అని కోపాలు వస్తాయి. సరే హైదరాబాద్ వెళ్లారు... కానీ అక్కడ చేసిందేమిటి? కంటికి శస్త్రచికిత్స చేయించుకునేందుకు బెయిల్ పొంది రాజకీయ భేటీలు నిర్వహించారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ వచ్చుంటే ఆయన ఏం చేసినా మేం అడగం. ఇప్పుడు కంటికి శస్త్రచికిత్స చేయకపోతే కళ్లు పోతాయని, చర్మవ్యాధులకు చికిత్స చేయకపోతే గుండె ఆగిపోతుందన్నట్టు నానా యాగీ చేసి బెయిల్ తెచ్చుకున్నారు" అంటూ సజ్జల విమర్శలు చేశారు. అరెస్ట్ కాకముందు సభల్లో... వయసు తనకో సమస్య కాదన్న చంద్రబాబు... అరెస్టయ్యాక వయసు, వ్యాధులను ప్రస్తావించడాన్ని ఏమనాలని సజ్జల ప్రశ్నించారు.



# రాయలసీమ హక్కుల సభ విజయవంతం.

**-చీకటి చట్టం రద్దుకై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉద్యమించాలి.--చీకటి చట్టం రద్దు కోసం క్షేత్రస్థాయి ప్రత్యక్ష కార్యక్రమాలు.**

**-శ్రీబాగ్ ఒప్పంద అమలు కోసం గత సంవత్సరం రోడ్లెక్కిన పాలకులు నేడు ఎక్కడ?**

**-అశేష ప్రజల సమక్షంలో నీటి అవగాహనే రాయలసీమకు రక్ష పుస్తకావిష్కరణ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
శ్రీబాగ్ ఒడంబడిక 86వ వార్షికోత్సవం సందర్భంగా రాయలసీమ హక్కుల దినోత్సవ సభ గురువారం నాడు రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో నంద్యాలలో ఘనంగా నిర్వహించడమైనది.రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్. రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.వై ఎన్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ శ్రీ బాగ్ ఒడంబడిక పూర్వపరాలను సమగ్రంగా వివరించారు.బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ..
ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 70 సంవత్సరాల కాలంలో శ్రీబాగ్ ఒడంబడిక లోని అనేక హక్కులు సాధించినట్లుగా సాధించి తిరిగి పోగొట్టుకున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాలు చేసిన కార్యక్రమాల పర్యవసానంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తున్నాం అని శాసనసభలో ప్రకటించిన విషయం ఆయన ఈ సందర్భంగా గర్తుచేసారు. న్యాయ రాజధాని, న్యాయ సంబంధమైన అనేక కార్యాలయాలను, రాయలసీమ కరువు నివారణ పథకం కింద అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతూ శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని పాలకులు ప్రకటనలు చేసిన విషయాన్ని వివరించారు.శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతామని కర్నూలు కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం అంతా గత సంవత్సరం డిసెంబర్ లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని మరియు గత సంవత్సరం నవంబర్ 16 న వై సి పి ఊరూరునా శ్రీబాగ్ ఒడంబడిక దినోత్సవాన్ని నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసారు.కానీ శ్రీబాగ్ ఒడంబడికతో చేపట్టాల్సిన పాలనా వికేంద్రీకరణలో భాగంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిగా విస్మరించి నేడు శ్రీబాగ్ ఒడంబడిక రోజును కూడా పూర్తిగా విస్మరించి, మొఖం చాటు వేసారని దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. వీటిని విస్మరించడంతోపాటుగా గత నెల ఆరో తారీఖున కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన గెజెట్ నోటిఫికేషన్ ద్వారా రాయలసీమకు తరతరాలుగా ఉన్న నీటి హక్కుల్లో కోత విధిస్తూ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని తీవ్రంగా విమర్శించారు.
ఈ చట్టం అమలౌతే రాయలసీమలో కృష్ణ నదిలో నీళ్లు ఉన్నప్పటికీ, సాగునీటి హక్కులు హరించుకుపోవడం వలన, ఆకాశం వైపు చూసి జొన్న లేదా కొర్రలో వేసుకోనే దుస్థితి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు . ఈ దుస్థితి నుండి బయటపడడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాలకులపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ఈ అంశాలపై బాల ఈశ్వర రెడ్డి, పి డి ఎస్ యు రాంబాబు, అడ్వకేట్ శంకరయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాజశేఖర్, వాల్మీకి సంఘం అధ్యక్షులు పులికొండన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆత్మకూరు రవీంద్ర, రాజా విక్రమ్, ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత ఎజిఎం శివనాగి రెడ్డి తదితరులు మాట్లాడుతూ సాగునీటి సాధన సమితి చేపట్టే ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమాలలో పాల్గొని రాయలసీమ హక్కులను నిలబెట్టడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్న కేంద్ర




ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ఉపసంహరణకు ముఖ్యమంత్రి రాజకీయ దౌత్యం చేసి చట్టాన్ని నిలుపదల చేయాలని సభ డిమాండ్ చేసింది. చీకటి చట్టం రద్దుకు ముఖ్యమంత్రి కార్యాచరణ చేపట్టకపోతే సభా అభిప్రాయం మేరకు డిసెంబర్ మొదటి వారం నుండి ప్రతి వారం ఒక్కొక్క మండల కేంద్రంలో రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించాలని కార్యాచరణ రూపొందించారు.
సంతజుటూరు కృష్ణారెడ్డి సభలో తీర్మానాలను ప్రవేశపెట్టారు. సభికుల ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించిన తీర్మానాలను సభికులకు చదివి వినిపించారు. ఈ సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి రచించిన " నీటి అవగాహనే రాయలసీమకు రక్ష " అనే పుస్తకాన్ని నంద్యాల జిల్లా నుండి వచ్చిన రైతులు, రైతు నాయకులు, విద్యార్థి నాయకులు, అనేక ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ బహిరంగ సభకు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రైతులు, విద్యార్థులు, నంద్యాల పుర ప్రముఖులు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు. సాగునీటి సాధన సమితి కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి వందన సమర్పనతో కార్యక్రమం ముగిసింది.

# నత్తనడకన సాగుతున్న పనులు ఇబ్బందులు పడుతున్న పేషెంట్లు.



ఆంధ్ర ప్రగతి బనగానపల్లి నవంబర్ 16 : నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో జరుగు తున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని దాని వలన అక్కడికి వచ్చే పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ గురువర్ధన్ లు ఆరోపించారు. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె ప్రభుత్వ హాస్పిటల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఓవైపు పేషెంట్ల రాకపోకలకు సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే హాస్పిటల్లో ఓపి దగ్గర నుండి ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లకు సరైన సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# కులగణనలో వడ్డెరులను పక్కాగా లెక్కించాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే కులగణనలో వడ్డెరులను పక్కాగా లెక్కించాలని " ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఓర్సు.రామసుబ్బయ్య, ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య, ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ లు జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది.గురువారం సాయంత్రం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కులగణన పై జిల్లా కలెక్టర్ , జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణనను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి కులగణనను చేపట్టడం హర్షణీయమని తెలిపారు.కులగణన ప్రాధాన్యత ను వడ్డెరులను తెలియజేసే సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలని వడ్డెరులను కోరారు. ప్రత్యేక యాప్ నందు కులగణన సమగ్ర వివరాలను సేకరించాలని పేర్కొన్నారు.

# శాస్త్రీయ విద్యాసాధనకై పోరాడుదాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
విద్యార్థులు, యువజనులు శాస్త్రీయ విద్యాసాధనకై పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం నాడు నంద్యాల పట్టణంలో ఉమ్మడి కర్నూలు జిల్లా 6వ మహాసభ జరిగింది. ముందుగా విద్యార్థులు పద్మావతి నగర్ సర్కిల్ నుంచి శ్రీనివాస సెంటర్ మీదుగా వివేకానంద ఆడిటోరియం వరకు ప్రదర్శన ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన సభలో పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ జండా ఆవిష్కరణ చేసి సభకు అధ్యక్షత వహించారు... ఈ సభకు ప్రారంభం ఉపన్యాసం రామకృష్ణ డిగ్రీ కళాశాల అధినేత రామకృష్ణ రెడ్డి ప్రారంభించారు .ముఖ్య అతిథిగా పాల్గొన్న %ూణూఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యాపారీకరణ,కాషాయికరణ ముందుకు తెస్తున్నారని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా మూఢనమ్మకాలను, మనువాద భావజాలాన్ని విద్యార్థుల మెదడులోకి ఎక్కించాలని చూస్తున్నారన్నారు. నేను అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ, నేడు మాట తప్పి ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు అన్నారు. ప్రత్యేక హెూదా విభజన హామీల మాటే ఎత్తటం లేదన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తల మానికంగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మటానికి సిద్ధం అవుతున్నారు అన్నారు. రాష్ట్రాల ఫెడరల్ హక్కులను ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు అందించే పథకాలకు సవాలక్ష ఆంక్షలు పెట్టి విద్యార్థులకు దూరం చేస్తున్నారన్నారు. అమ్మ ఒడి పథకానికి 20 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. జీ ఒ 77 తీసుకువచ్చి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వకుండా విద్యను దూరం చేసింది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఎందుకు భర్తీ చేయటం లేదని ప్రశ్నించారు. 50,000 అ టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే డీఎస్సీ వేయడం లేదన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాల్లో ఉన్న కడప జిల్లాకు కడప స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. కనుక విద్యార్థుల సమస్యల పరిష్కార కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన




చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మోహన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి న్యూడెమోక్రసీ నంద్యాల డివిజన్ కార్యదర్శి శంకర్, జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, ఏఐకేఎంఎస్ నాయకులు గోపాల్, తదితరులు మాట్లాడారు... అనంతరం 15 మంది తోటి కర్నూల్ ఉమ్మడి జిల్లా కార్యవర్గాన్ని మహాసభ ఎన్నిక ఉంది. జిల్లా అధ్యక్షులుగా ఎస్ఎండి రఫీ, ప్రధాన కార్యదర్శిగా కే నాగరాజు, కోశాధికారి జ్ఞానేశ్వర్ తో పాటు మరో 15 మంది తోటి నూతన కమిటీ ఎన్నుకున్నారు.

# పాణ్యం లో నాడు - నేడు పనుల్లో నాణ్యత లేదు.



ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 16:
పాణ్యం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు నేడు పనుల పైన ఈరోజు అడిషనల్ డైరెక్టర్ గారికి కాలేజీలో జరుగుతున్నటువంటి . నాడు నేడు పనులలో నాణ్యత లేని సిమెంటు,ఇసుక,కంకర, కడ్డీలు ఏర్పాటు చేశారు. అని నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ అన్నారు. అయితే ఇప్పటివరకు, జరిగినటువంటి పనులలో విద్యార్థులకు ఫ్యాన్లు లైట్లు సరైనటువంటి టాయిలెట్స్, త్రాగునీరు, అలాగే కమీటి మెంబర్స్ తెలియకుండా, చెక్ బుక్ లు, పాత కమిటీ వారిని విచారణ చేయకుండా తూ తూ మంత్రంగా విచారణ చేసి చెక్ బుక్ లో డబ్బులు పరిమితికి మించి ఎక్స్ట్రా డబ్బులు డ్రా చేసుకొని నాణ్యత లేని పనులు చేపించారు. ఇప్పుడే గోడలు పగుళ్ళు ఇచ్చాయి ఇందులో నాణ్యత లేదు. అని ఆరోపించారు. ఈరోజు పాత కమిటీ వారిని ఒకరిని కూడా విచారించకుండా అయన వెళ్లారు,కాలేజీ చుట్టూ ఉన్న షాప్ లను తొలగించాలి, వాచ్ మెన్ ఏర్పాటు చెయాలి, స్పోర్ట్స్ కు పి. ఇ టీ, మాస్టర్ను ఏర్పాటు చేయాలి, ఒకేషనల్ ల్యాబ్స్, బైపిసి, ల్యాబ్స్ లో సరైన పరికరాలు, ఏర్పాటు చేయాలి, నాణ్యత లేని పనులను చేపట్టినటువంటి అధికారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ అడిషనల్ డైరెక్టర్ పి. శ్రీనివాసులు గారికి వినతి పత్రం అందజేశారు . మండల నాయకుడు సతీష్ పాల్గొన్నారు.

# సాగునీటి కోసం మోటార్లు వినియోగిస్తే చర్యలు తీసుకోండి.

**-ప్రధాన కాలువ తూముల సమీపంలో రైతులు ఉంటే చర్యలు తీసుకోండి.**

**-జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 16:
కేసీ కెనాల్ ఆయకట్టు కింద పంటలు సాగు చేసిన రైతులు పంట పొలాలకు మోటార్ ఇంజన్ల ద్వారా అక్రమంగా నీటిని వినియోగిస్తే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత మండల తాసిల్దారులు, పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసీ కెనాల్ వారబందీ నీటి విడుదలపై ఇరిగేషన్, వ్యవసాయ,సంబంధిత మండల తాసిల్దారులు, పోలీసు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ కేసీ కెనాల్ పరివాహక ప్రాంతంలో అక్రమ నీటి వాడకాన్ని అరికట్టేందుకు సంబంధిత మండల తాసిల్దారులు, పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. కె.సి.ప్రధాన కాలువ నుండి మోటార్ ఇంజన్ల ద్వారా అక్రమంగా నీటిని వాడితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల తాసిల్దార్, ఎంపీడీవో, కేసీ కెనాల్ ఇంజనీరింగ్ అధికారి, ఎస్సై, వ్యవసాయ అధికారి మండల బృందంగా, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, పోలీస్, వ్యవసాయ, ఇరిగేషన్ సిబ్బంది గ్రామ బృందాలుగా ఏర్పాటై కాలువల వెంట పర్యవేక్షించి మోటార్లతో అక్రమ నీటిని వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కె.సి.కెనాల్ ప్రధాన కాలువ తూముల సమీపంలో రైతులు ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు.
దొర్నిపాడు మండలంలో కొంతమంది రైతులు కెనాల్ పై అక్రమంగా పైపులు వేసుకొని దిగువ ఆయకట్టు రైతులకు నీరందకుండా అడ్డుకుంటున్నారన్నారు. అలాగే స్లూయిస్ ల దగ్గర ఇష్టం వచ్చినట్లు ఆపరేట్ చేయకుండా సంబంధిత ఇరిగేషన్, పోలీస్,వ్యవసాయ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కెనాల్ మీద వ్యవసాయ మోటార్లు వినియోగించకుండా నిరంతరాయంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పొన్నాపురం నుండి 16వ లాక్ వరకు (జిల్లెల) 16వ లాక్ నుండి 27వ లాక్ వరకు (ఆళ్లగడ్డ) దిగువ ప్రాంత రైతులకు 7 రోజులు చొప్పున వారబందీ ప్రకారం నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కేసీ కెనాల్ ఈఈ ని కలెక్టర్ ఆదేశించారు. పై ప్రాంతాల్లో ఉన్న రైతులే నీటిని కట్టుకోకుండా క్రింది పాత్ర రైతులకు కూడా నీరు వదిలేందుకు ఒప్పందం చేసుకొని రైతులు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉన్న నీటి వనరులను చక్కగా సద్వినియోగం చేసుకొని వీలైనంత అధిక ఆయకట్టుకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కూడా నీటిని వృధా చేయకుండా సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
రబీ సీజన్ లోని పంటలకు నీరు ఇచ్చే అవకాశం లేనందున రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం ఇవ్వాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు వారబందీ ప్రకారం నీరు ఇచ్చే సమాచారాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వివరించాలన్నారు.



ఆంధ్ర ప్రగతి తెలుగు దినపత్రిక
శుక్రవారం నవంబర్ 17- 2023

# ప్రజాసంక్షేమ సమతుల్యానికి గడప గడపకు మన ప్రభుత్వం ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డు జ్ఞానాపురంలో వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని వార్డు ఇంచార్జ్ ఎద్దు రవి ఆధ్వర్యంలో 175 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా వార్డు వైసిపి నాయకులందరూ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి గజమాలతో స్వాగతం పలికారు వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వార్డులో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగాయని ముఖ్యంగా వృద్ధులు ఒకటవ తేదీ న పించన్లు ఇంటి వద్దకే రావడంతో సంతోషం వ్యక్తం చేశారు దాదాపు వార్డులో ఉన్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వార్డులో ఉన్న చిన్న సమస్యలను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వాటిని అక్కడే ఉన్న అధికారులకు తెలిపి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ
రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏపి స్థాయిలో , ఏపి వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై ఆరా తీసి అడిగి తెలుసుకోవడం జరిగిందని. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు తెలుగుదేశం నాయకులు ఎలక్షన్లు దగ్గరికి రావడంతో ప్రజలకు కల్లి బుల్లి మాటలు చెబుతూ మోసం చేయడానికి సిద్ధమయ్యారని జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక వాటిపైనే దుష్ప్రచారం చేస్తున్నారని ఎన్ని అబద్ధాలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని ప్రజలు జగనన్న పాలన ను కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కనుమరుగే సమయం ఆసన్నమైందన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్ ,కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్, కలం భాష, కో ఆప్షన్ సభ్యులు శోభారాణి, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ ఆమీర్, సాయిరాం రెడ్డి, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, దేవనగర్ బాషా, రహంతుల్లా, పులి ప్రకాష్, అంజి, దండే సుధాకర్,వార్డు వైసిపి నాయకులు ఎద్దుల ప్రవీణ్ ,ప్రసన్న జీవన్,సంజీవ,పాల్, మరియు సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హెల్మెట్ వాడకంపై మరియు రోడ్డు భద్రతా నిభందనల గురించి అవగాహన కార్యాక్రమం.

### -పోలీసు అదికారులు మరియు 250 స్కూల్ పిల్లలతో వారి సిబ్బందితో ర్యాలీ నిర్వహణ.
### -హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యం చేరండి.
### -వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి.
### -నంద్యాల ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాల జిల్లా రోడ్డు ప్రమాదాలు నివారణకు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోని రైతు బజార్ వద్ద గల శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం వారి విద్యార్థుల సహకారంతో రోడ్డు ప్రమాదాలనివారణ కొరకు మరియు హెల్మెట్ వాడకంపై మరియు రోడ్డు భద్రతా నిభందనల గురించి స్కూల్ అవారణ లో రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ అవేర్నెస్ గురించి విద్యార్థులకు అవగాహన,హెల్మెట్ ప్రాముఖ్యత ట్రిబుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తో జరుగు నష్టాలను వివరిస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అంతే కాక ప్రజల అవగాహనకొరకు విద్యార్థులతో ర్యాలీని స్కూల్ వద్ద నుండి బేకర్స్ పార్క్ మీదుగా రాజ్ తియేటర్ ,శ్రీనివాస సెంటర్,శ్రీనిధి సెంటర్,చందన బ్రదర్స్ బోర్డ్ మీదుగా స్కూల్ వద్దకు అవగాహన ర్యాలీ చెయ్యడం జరిగింది.ఈ ర్యాలీనందు యముడి వేషధారణ ప్రత్యక ఆకర్షణగా నిలిచింది.
ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్ మాట్లాడుతూ హైవే లలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మరియు రోడ్డు భద్రతా నిభందనలు పాటించాలని తెలియజేస్తూ రోడ్డు నిభందనలను మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని విద్యార్థిని విద్యార్తులకు ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నిభందనల పాటించకపోతే పోలీసులు భారీగా ఫైన్ విధించడంతోపాటు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.
ట్రాఫిక్ నియంత్రణకు ,రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు, అధికారులు ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేస్తూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని దాన్ని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ కొంతమంది ట్రాఫిక్ నిభందంలు పాటించకుండా ప్రమాదాలకు గురౌతున్నరు.హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని తెలిసినా, చాలా మంది అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. హెల్మెట్లు లేకుండానే రోడ్ల మీద బైక్లు నడుపుతూ ఉంటారు.వారిపై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. ద్విచక్ర వాహనంలో వెళ్లేటప్పుడు అతివేగంగా అజాగ్రత్తగా వెళ్లకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని తెలియజేశారు.
మీరు చేసే ఒక చిన్న తప్పిదం వల్ల ప్రమాదం సంభవించి మీరు మాత్రమే కాకుండా అవతలి వ్యక్తి కూడా తీవ్రంగా గాయపడడం లేదా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.
హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి. కేవలం మోటార్ వాహన చట్టంలోని నిబంధనల కోసమో లేక పోలీసులు వేసే జరిమానా నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెట్ను ధరించడం కాకుండా మన భద్రత కోసం, మనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల కోసం హెల్మెట్ను తప్పనిసరిగా ధరించండి .ప్రమాదాలలో బండి నడుపుతున్న వ్యక్తితో పాటు కొన్నిసార్లు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్లే పాదచారులు కూడా మీరు చేసే తప్పిదం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు.విద్యార్తులైన మీరు ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి.ఇది మీ సంక్షేమం కొరకు తీసుకునే చర్యలో భాగంగా గుర్తించాలని తెలియజేశారు. హెల్మెట్ దరించకపోవడం వలన ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు.
ఈ కార్యాక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జూనైద్, నంద్యాల ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్, ఎస్సై లు లక్ష్మయ్య,దేవేంద్ర గారు, స్కూల్ విద్యారిని విధ్యార్తులు పాల్గొన్నారు.




# శ్రీ బాగ్ ఒడంబడిక అమలు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు నవంబర్ 16:
వైసీపీ ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం రాయలసీమ హక్కులను పణంగా పెట్టిందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి పి.మజీద్ మియా,డివిజన్ నాయకులు పి.లాజరేసు,పి. వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నుండి తహసిల్దారు కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగానికి ఏపీ విభజన చట్టానికి వ్యతిరేకంగా కృష్ణాజిల్లాల పూనం పంపిణీ పై చీకటి జీవోను తీసుకొచ్చిందని వారు ఆరోపించారు. ఈ జీవోను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం లేదని తన రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ హక్కులను పణంగా పెట్టిందని అన్నారు. ఈ జీవో సీమ సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఈ చీకటి జీవోను అడ్డుకోకపోతే వర్షాలు బాగా పడిన సంవత్సరాలలో కూడా కృష్ణా నదిలో నీరు ప్రవహిస్తున్నా, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు నీరు పొందే హక్కులు కోల్పోతామని తెలియజేశారు శ్రీ బాగోప్పందాన్ని గౌరవిస్తున్నామని చెబుతూ జగన్ ప్రభుత్వం రాయలసీమలో న్యాయ రాజధాని ఏర్పాటు సాగునీటి హక్కులు ప్రాజెక్టుల నిర్మాణాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు కృష్ణ నీటిని నిల్వ చేసుకోవడానికి ఉన్న అరకురా రిజర్వాయర్ల మరమ్మత్తులను కూడా చేపట్టలేదని విమర్శించారు. తక్షణమే శ్రీ బాగ్ ఒడంబడిక ను అమలు చేసి రాయలసీమ నికరజలాలకు 6.5% నీటిని వెంటనే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కర్నూల్ లో హైకోర్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఉడంబడికను అమలు చేయలేని పక్షంలో రాయలసీమ వ్యాప్తంగా ఉన్న రైతులను వ్యవసాయ కూలీలను విద్యార్థులను యువజనులను సమీకరించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు పి.మర్రిస్వామి, చూరిబి, సురేషు,నాగార్జున. మహబూబ్ బాషా బి ఉపేంద్ర ఈ నాగశేషులు చాకలి మద్దిలేటి పార్టీ కార్యకర్తలు సువర్ణ, భాస్కర్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలను జయప్రదం చేయండి.

### - మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాలలో 17, 18, 19వ తేదీలలో జరిగే రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కేంద్రం సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో దుర్గా భవాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడుతుందని పేర్కొన్నారు ఈ మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది మహిళలు పాల్గొంటారని
ఆమె తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలని, పెరుగుతున్న ధరలు అదుపు చేయాలని డిమాండ్ చేశారు.
శుక్రవారం టేక్కే మార్కెట్ యార్డ్ నుండి మహిళలతో భారీగా ప్రదర్శన ఏర్పాటు చేశామని, రాజ్ సర్కిల్, శ్రీనివాస సెంటర్ మీదుగా మునిసిపల్ టౌన్ హాల్ కు ప్రదర్శన చేరుకుంటుందని, టౌన్ హాల్ ప్రాంగణంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభలో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆమె వివరించారు. మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ భారతదేశం మూడవ ఆర్థికదేశంగా ఉందని చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం ఆకలి సూచీలో 111వ స్థానంలో ఉందని, మన పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక కంటే తక్కువ స్థానంలో ఉన్నామన్నారు. పౌష్టికాహార లోపం అధిక స్థాయిలో ఉందని ఆమె పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువును నివారించి ఆహార భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మహిళా బిల్లు తెచ్చారని కానీ అది చట్టరూపం దాల్చేందుకు ఎక్కువ సమయం పడుతుందన్నారు. 2024 ఎన్నికల్లో మహిళా బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరువుతో అల్లాడుతున్నారని, వలసలు వెళు తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వలసల నివారణకు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, అకృత్యాలు ఎక్కువయ్యాయని, వీటిపై ఈ సమావేశాల్లో తీర్మానాలు చేసి వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ప్రతిపక్షాలపై దాడులు జరుగుతున్నాయని, గొంతేత్తే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆమె ఆరోపించారు. ఈ ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఎలా ఏర్పడిందో కేసీఆర్కు అవగాహన లేదు: చిదంబరం

తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని ఆ పార్టీ సీనియర్ నేత కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పరిస్థితిని చూసి తనకు చాలా అసంతృప్తి కలిగిందని చెప్పారు. రాష్ట్రంలో ధరలు, నిరుద్యోగం విపరీతంగా పెరిగాయని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సమయంలో చెప్పి ఆ తర్వాత మోసం చేశారని విమర్శించారు. కేసీఆర్ కి చరిత్రపై సరైన అవగాహన లేదని... ఆంధ్రప్రదేశ్ ఎలా ఏర్పడిందో సరిగా తెలుసుకోలేదని చిదంబరం ఎద్దేవా చేశారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో కేసీఆర్ ఏం మాట్లాడారో తనకు గుర్తుందని తెలిపారు. కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ అంటున్నారని... తనకు వచ్చే సీట్లతో ఆయన కేంద్రంలో చక్రం ఎలా తిప్పుతారని ఎద్దేవా చేశారు

# కమ్మ వెంకటేశ్వర్లు మోసానికి గురైన సుగుణమ్మకు న్యాయం చేయాలి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 16:
ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధిత మహిళలకు అండగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరాయి. కర్నూలు నందలి స్థానిక ధర్నా చౌక్ నందు కమ్మ వెంకటేశ్వర్లు మోసానికి బలైన కురువ సుగుణమ్మ ,లక్ష్మీ లకు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి తెలిపారు. రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో బాధితురాలు సుగుణమ్మతో పాటు ముడియం సునీత, ఈరమ్మ ,దూదేకుల మాబ్బి, హుస్సేన్ బి ఆకుతోట పద్మావతి లు సంఘీభావంగా దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ డిఎస్పి యుగంధర్ బాబు అండతో మహిళలను ఆర్థికంగా మోసం చేస్తున్నటువంటి కమ్మ వెంకటేశ్వర్లు అతనికి కొమ్ము కాస్తున్న డిఎస్పి యుగంధర్ బాబులపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి బాధిత మహిళలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. డీఎస్పీ యుగంధర్ బాబు సర్వీస్ రిజిస్టర్ ని ఒకసారి చెక్ చేస్తే అతను పనిచేసిన ప్రతి చోటా ఎలాంటి చర్యలకు పాల్పడ్డారో గమనిస్తే తెలుస్తుంది అని ఆమె అన్నారు. స్థానిక కలెక్టరేట్



ధర్నాలో ఒక మహిళను ఇష్టం వచ్చినట్లు దూషించిన సంఘటనను మహిళలు ఇంకా మర్చిపోలేదని, అలాగే పాణ్యంలో పనిచేస్తున్న సందర్భంలో ఒక దళిత కానిస్టేబుల్ పై దాడి చేసిన విషయం,అతను ప్రవర్తించిన తీరు అప్పటి యస్.పి సీతారామాంజనేయులు గారి ఆగ్రహానికి గురైన విషయం అందరికీ తెలిసిందేనని ఆమె తెలిపారు. బాధిత మహిళకు ఏదైతే పొలం అమ్ముతానని కమ్మ వెంకటేశ్వర్లు చెప్పాడో అదే పొలాన్ని డిఎస్పీ తన భార్య పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈరోజు బాధిత మహిళ సుగుణమ్మకి మరొక బాధితురాలు లక్ష్మీకి అన్యాయం చేశారని, మహిళలను ఆర్థికంగా మోసం చేసి ఆర్థిక నేరాలకు పాల్పడిన డిఎస్పీ యుగంధర్ బాబును తక్షణమే విధులనుంచి తొలగించి ఆపై విచారణ జరిపించాలని ఆమె జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కోరారు. భాదిత మహిళలకు న్యాయం జరగని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్యవేదిక టీం మరియు కమ్మ వెంకటేశ్వర్లు దగ్గర పొలాన్ని కొన్నటువంటి సుగుణమ్మతో పాటు మిగతా భాగస్తులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ముసాయిదా ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నాం.

**-చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్‌కుమార్ మీనాకు వివరించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 16:
జిల్లాలో స్పష్టమైన ముసాయిదా ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.గురువారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి మరియు ఓటర్ల నమోదు, అనామలిస్ ఓటర్ల పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటి నుండి ఇప్పటి వరకు ఫారం-6 దరఖాస్తులు 20,319 పెండింగ్ లో వున్నాయని, ఫారం-7 దరఖాస్తులు 11,528, ఫారం-8 దరఖాస్తులు 8907 పెండింగ్ లో వున్నాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. పెండింగ్ లో వున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారులు, తాసిల్దారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో, జంక్ క్యారెక్టర్స్,10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్ లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరిస్తామన్నారు. గత నెల 27వ తేదీ ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 957 ఓటర్లు అదనంగా నమోదు కాగా, షిఫ్ట్,డబల్, డెత్ తదితర కారణాలవల్ల 3089 ఓటర్లను తొలగించగా నవంబర్ 15 నాటికి జిల్లాలో 13,56,152 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్ కు చర్యలు తీసుకుంటామని కమిషనర్ కు నివేదించారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యర్థనలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతోందన్నారు. రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతి చెందిన, మారిపోయిన, డబుల్ ఎంట్రీ ఓట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభ్యర్థనలు అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే మీడియాలో వచ్చే వార్తలపై కూడా దృష్టి సారించి వాస్తవాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... ముసాయిదా ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించడానికి ఒక చెక్ లిస్టు పెట్టుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా కులగణన కార్యక్రమం.

**-జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 16:
జిల్లాలో కులగణన సర్వే ప్రక్రియను పగడ్బందీగా చేపట్టెందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కులగణన సర్వే ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు హాబీబుల్లా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రబోస్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఎపి ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ డైరెక్టర్ ఖాజీ అబ్దుల్ కలామ్, డిఆర్ఓ పుల్లయ్య, వివిధ కుల సంఘాల పెద్దలు, ఎన్జీఓలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం మేరకు ఈ నెల 27 వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా కుల గణన సర్వే ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఇందుకు సంబంధించి అధికారులు, ఎన్జీవో సంస్థలు, కుల సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రత్యేక యాప్ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రొఫార్మాలో వివరాలు సేకరించి కులగణన చేపట్టడం జరుగుతుందని ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ కూడా ఇచ్చామన్నారు.



ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మిదేవి, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డంపు యార్డ్ నుండి వచ్చే పోగతో

# పేద ప్రజల ప్రాణాలను కాపాడండి.

**-మాజీ ఎమ్మెల్యే భూమా.**











ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి భీమవరం కు వెళ్లే దారిలోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ ను గురువారం సందర్శించారు. అనంతరం పివి నగర్,హరిజనవాడ ప్రజలతో మాట్లాడాడు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే పొగ అనర్థాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ...గత ఆరు నెలలుగా మున్సిపల్ డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న పొగ తో పివి నగర్ ప్రజలు తీవ్ర అనారోగ్య గురువుతున్నారని మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మరియు శానిటేషన్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం అందరికీ తెలిసిన విషయమేనంద్యాల పట్టణ శివారులోని భీమవరం వెళ్లే దారిలో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ కు నంద్యాల లోని కొన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ట్రాక్టర్ల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా క్రింది భాగంలో సర్జికల్ వేస్ట్ ను తీసుకొస్తూ,వాటిపై చెత్తా చెదారాన్ని తీసుకొస్తూ,సర్జికల్ వేస్ట్ ను చెత్త తో కాల్చడం వల్ల వచ్చే పొగతో కొందరు అనారోగ్యాల పాలవుతున్నారు.సర్జికల్ వేస్ట్ అంటే ఆసుపత్రుల్లో నుంచి వచ్చే సూదులు,గ్లౌజ్,మాస్క్,కాటన్,సెలైన్ బాటిల్స్,ఆపరేషన్ చేసి తొలగించిన పదార్థాలు,టాబ్లెట్స్,సిరప్ లు ప్లాస్టిక్ కవర్లలో చుట్టి వస్తున్నాయి.ప్రభుత్వ నిభందనల మేరకు ప్రతి ఆసుపత్రిలో రోజు వచ్చే సర్జికల్ వేస్ట్ ను పోల్యూషన్ బోర్డ్ కు సంభందించిన వాహనం లో సేకరించి ఏ రోజుకు ఆ రోజు సర్జికల్ వేస్ట్ ను కాల్చిపడేయాలనే నిబంధన వుంది.కాని నంద్యాలలో కొన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ప్రతి రోజూ ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డు కు చేరుతోంది. అయితే ఈ మున్సిపల్ డంపింగ్ యార్డు సుమారు 14 ఎకరాల విస్తీర్ణంలో వుంది. డంపు యార్డ్ పూర్తిగా నిండిపోవడంతో చెత్త ను తొలగించడానికి 56 వేల మెట్రిక్ టన్నులు ను తొలగించేందుకు ప్రభుత్వం దాదాపు5.50 కోట్లను విడుదల చేసినట్లు అధికారులు చెప్పుకొస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి లోనే గడువు ముగిసినట్లు తెలుస్తోంది. ఇంతలో ఏమి అయిందో ఏమో గాని నాటి నుంచి నేటి వరకు చెత్త తరలించే సూచనలు కనిపించలేదు.లోగుట్టు పెరమాళ్లకు ఎరుక అన్న చందంగా డంపింగ్ యార్డు లో ఈ తతంగమంతా నడుస్తుంది.కొన్ని ఆసుపత్రుల వద్ద చెత్త పన్నుతో పాటు ఆసుపత్రి స్థాయిని బట్టి ప్రతి నెల 1000,2000,3000 ఇంకా పెద్ద,పెద్ద ఆసుపత్రుల వద్ద పెద్ద మొత్తం లో తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు తీసుకుంటారు తప్ప బిల్లులు కూడా ఇవ్వరని కొందరుఆరోపిస్తున్నారు.కొందరు చెత్త పన్ను తో పాటు సర్జికల్ వేస్ట్ కు అదనంగా చెల్లిస్తామని బహిరంగంగా చెప్పలేమనిచెబుతున్నారు. డంపింగ్ యార్డ్ కు సర్జికల్ వేస్ట్ రావడంలో తప్పు ఆసుపత్రుల యాజమాన్యాలదా..? అధికారులదా..? మరియు సిబ్బందిదా. ? తేల్చాల్సి ఉంది. అదేవిధంగా డంపు యార్డులో వైద్య పదార్థాలకు నిప్పు పెట్టడంతో అందులో నుండి వెలబడే పొగ వల్ల డంప్ యార్డు కు సమీపంగా ఉన్న పివి నగర్ ప్రజలు ఆయాసం ఉబ్బసం శ్వాస కోసం తీవ్ర అనారోగ్య పాలవుతూన్నారు. ప్రధానంగా మున్సిపల్ డంప్యార్డు పొగ సమస్యను ఒకటవ వార్డు కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా అనేకసార్లు డంప్ యార్డ్ దగ్గర పీవీ నగర్ ప్రజలు డంప్ యార్డ్ ను ఇక్కడి నుండి తొలగించాలని అనేకసార్లు నిరసన తెలియజేశారు. ప్రతిరోజు డంపు యార్డ్ నుండి వెలువడే పొగతో పివి నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాల్సిన మున్సిపల్ అధికారులు పీవీ నగర్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అంతేకాకుండా డంప్ యార్డ్ నుండి వెలుపడే పొగ పివి నగర్, హరిజనవాడ, బయటిపేట, నీలి వీధి, సంజీవనగర్, గాంధీ చౌక్, జగజ్జనని నగర్, ఆత్మకూరు బస్టాండ్, ఫారుక్ నగర్, తదితర ప్రాంతాలలో ఈ పొగ వ్యాపిస్తున్నది. ముఖ్యంగా పివి నగర్ హరిజనవాడ ప్రాంతాల లో నివసించే ప్రజలు రెక్కాడితే తే గాని డొక్కాడని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు మున్సిపల్ డంప్ యార్డ్ నుండి వెలుపడే పొగతో పాటు, పక్కనే ఉన్న స్మశాన వాటికలో శవాలను దహనం చేస్తుండడంతో వాటి నుండి వచ్చే పోగతో పివి నగర్ హరిజనవాడ లోని పేద ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని,ఈ విషయం గురించి కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేసారు.ఈ డంపు యాడ్ నుండి వచ్చే పొగతో తమ ప్రాణాలు పోతున్నాయని, కాపాడమంటూ ప్రజల అధికారులు వేడుకుంటున్నారు.అలాగే 1 వార్డ్ హరిజన వాడ లో టీడీపీ ప్రభుత్వం లో 80% పూర్తి అయిన వాటర్ ట్యాంక్ వైసీపీ ప్రభుత్వం వచ్చి 4.1/2 సంవత్సరాలు అయిన ఇంకా పూర్తి చేయకుండా అలానే పెండింగ్ లో ఉంచడం,హరిజన వాడాలో మురుగు దొడ్లకి కనీస వసతులు లేవు,బోరింగ్ పనిచేయడం లేదు అని ప్రజలు బ్రహ్మానంద రెడ్డి కి తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పివి నగర్, హరిజనవాడ ప్రజలు,మహిళలు,కౌన్సిలర్స్ నాగార్జున, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి,ముడియం కొండా రెడ్డి,మారం వినయ్ కుమార్,రాంపల్లె రామి రెడ్డి మధు బాబు, బాలు, పెద్ద స్వామి, గురు ప్రసాద్, కైలాష్,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు